


బుధవారం 9 జూలై 2025 పేజీలు : 10

## జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**మధ్యాహ్న భోజనానికి సంబంధించి తీవ్ర ఆగ్రహం**

**ప్రభుత్వ పాఠశాలలో మెనూ పాటించకపోవడంపై కలెక్టర్ వార్చరికలు**

**అక్రమ ఇసుక రవాణాపై సీరియస్**



**కోహెడ, జూలై 08 (ప్రజా జ్యోతి)**కొహెడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పంపిణీని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో బోజన ప్రదేశం శుభ్రంగా లేకపోవడంతో పాటు, మెనూ ప్రకారం “సాంబారు” లేకుండా కేవలం ఆలుగడ్డ కూర మాత్రమే వండడం కలెక్టర్ దృష్టికి వచ్చింది. ఈ విషయం పై ప్రిన్సిపల్ మరియు వంట సిబ్బందిని ప్రశ్నించగా, వారు ఇది ఒక్క రోజు మాత్రమే ఇలా జరిగిందని, మామూలుగా మెనూ పాటిస్తున్నామని సమాధానం ఇచ్చారు. అయితే, డైనింగ్ హాల్ ఉన్నప్పటికీ విద్యార్థులకు కిచెన్ షెడ్ ముందు భోజనం అందించడం సరైనది కాదని కలెక్టర్ వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో తప్పనిసరిగా డైనింగ్ హాల్ లోనే భోజనం సరఫరా చేయాలని, మెనూను కచ్చితంగా పాటించాలని ఆమె కఠినంగా ఆదేశించారు. విద్యార్థుల బోధన మరియు భోజన వ్యవస్థలో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవు,అని ఆమె స్పష్టం చేశారు. అంతకుముందు, మండల సమాఖ్య భవనంలో స్టీల్ బ్యాంక్ ను కూడా కలెక్టర్ పరిశీలించారు. తరువాత, మండలంలోని పలు వాగులలో ఇందిరమ్మ ఇళ్లకు అని టోకెన్లు తీసుకుని అక్రమంగా వేరొక చోటికి ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను కలెక్టర్ గమనించారు. వెంటనే తహసీల్దార్ లను ఆదేశిస్తూ, అక్రమ ఇసుక రవాణాను ఉపేక్షించబోము, అసలైన లబ్దిదారులకు ఇసుక అందేలా చర్యలు తీసుకోండి,అని స్పష్టం చేశారు. ఇసుక అక్రమ రవాణాపై మండల పోలీస్ అధికారులు, తహసీల్దార్లు కఠినంగా స్పందించాలని సూచించారు.

# ఓటర్ జాబితా పక్కాగా ఉండాలి



తప్పులకు ఆస్కారం లేకుండా జాగ్రత్తగా ఓటర్ జాబితా తయారు చేయాలని అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్ అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ రైతు వేదికలో దౌల్తాబాద్, రాయపోల్ బిఎల్ వోల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఓటర్ నమోదు పై అవగాహన కల్పించారు. అనంతరం గోవిందాపూర్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రం, దౌల్తాబాద్ పిహెచ్ సీ, మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు చేయాలన్నారు.


# పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్, పోలీసుల దాడి



*హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవేంద్ర నగర్ గ్రామ వడ్లూరి లక్ష్మణ్ పశువుల కొట్టంలో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, హుస్నాబాద్ పోలీసులు వెళ్లి రైడ్ చేసి పదిమందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 43 వేల 099 రూపాయలు, 09 మొబైల్ ఫోన్లు, 9 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.*

# పేకాట స్థావరం పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్, పోలీసుల దాడి

**43 వేల 099 రూపాయలు, 09 మొబైల్ ఫోన్లు, 09 మోటార్ సైకిళ్లు స్వాధీనం**



**హుస్నాబాద్, జూలై 08 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవేంద్ర నగర్ గ్రామ వడ్లూరి లక్ష్మణ్ పశువుల కొట్టంలో కొంతమంది వ్యక్తులు కలిసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, హుస్నాబాద్ పోలీసులు వెళ్లి రైడ్ చేసి పదిమందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 43 వేల 099 రూపాయలు, 09 మొబైల్ ఫోన్లు, 9 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. హుస్నాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. హుస్నాబాద్ పట్టణానికి చెందిన దొంతరవేణి ఐలయ్య తండ్రి కొమరయ్య, బొర్రా శ్రీనివాస్ తండ్రి రాజయ్య, చెన్నూరి శ్రీనివాస్ తండ్రి మల్లేశం, కుట్ల రాజయ్య తండ్రి మల్లయ్య, బసవేణి సాగర్ తండ్రి బాలయ్య, ఐపాక శ్రీనివాస్ తండ్రి రాజయ్య, పత్రి మహేందర్ తండ్రి సోమయ్య, మహమ్మద్ షబ్బీర్ తండ్రి అఫ్జల్ మియా, వంటడుపాల వెంకటస్వామి తండ్రి రాజయ్య, తూర్పాటి అనిల్ తండ్రి వెంకటయ్య అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# ఓటర్ జాబితా పక్కాగా ఉండాలి



– అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్



**రాయపోల్ జూలై 8 ప్రజా జ్యోతి:** తప్పులకు ఆస్కారం లేకుండా జాగ్రత్తగా ఓటర్ జాబితా తయారు చేయాలని అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్ అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ రైతు వేదికలో దౌల్తాబాద్, రాయపోల్ బిఎల్ వోల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఓటర్ నమోదు పై అవగాహన కల్పించారు. అనంతరం గోవిందాపూర్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రం, దౌల్తాబాద్ పిహెచ్ సీ, మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు చేయాలన్నారు. మృతుల తొలగింపు, సవరణ, కొత్త ఓటర్లు ఎలా నమోదు చేయాలి తదితర అంశాలను వినియోగించాల్సిన ఫారాలను క్షుణ్ణంగా వివరించారు.మహాత్మా గాంధీ గురుకుల పాఠశాల, ప్రాథమిక పాఠశాలల తరగతి గదుల్లోకి వెళ్లి చదువులు ఎలా సాగుతున్నాయని విద్యార్థులను అడిగి భోజనాల తీరును పరిశీలించారు. దౌల్తాబాద్ ప్రాథమిక ఆరోగ్యానికి తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సిబ్బందికి సూచించారు. వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు సీజన్లో వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించాలని తెలిపారు. అంతకుముందు అంగన్వాడి చిన్నారులతో కూర్చొని పౌష్టికాహారం పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గోవిందాపూర్ లో వన మహోత్సవంలో పాల్గొని మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి లింగస్వామి, ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, తహసిల్దార్ చంద్రశేఖర రావు, మండల విద్యాధికారి కనకరాజు, ప్రిన్సిపల్ స్వప్న, ఎంపీవో గఫూర్ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు...

## పేదల పెన్నిధి డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్**

**కోరుట్ల :** పేదల పెన్నిధి డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తరాలు మారిన ఆయన పాలనను ఎవరు మర్చిపోలేదని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్ అన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను పట్టణంలోని జువ్వాడి భవన్ లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం తిరుమల గంగాధర్ మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా చేసిన కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఆరోగ్యశ్రీ ఫీజు రియంబర్స్మెంట్, జలయజ్ఞం, రైతు రుణమాఫీ పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడమే కాకుండా విద్యుత్ రంగం రోడ్ల అభివృద్ధికి మొదటి ప్రాధాన్యతను ఇచ్చారని కొనియాడారు ఆయన 29 సంవత్సరాలకే అసెంబ్లీలో పులివెందుల నుండి అడుగుపెట్టారని 1983లో అంటే కేవలం 35 సంవత్సరాల వయసుగల ఆయన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టిన నాయకుడుగా చరిత్ర సృష్టించాలన్నారు.. ఐదు సార్లు ఎమ్మెల్యేగా నాలుగుసార్లు ఎంపీగా గెలిచి పార్టీ అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న తాను మాత్రం పదవిలోనే కొనసాగాడని కొనియాడారు. 2004 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడానికి ముఖ్య పాత్ర పోషించి ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించారన్నారు. అనంతరం ఆయన ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలుపరచి ప్రజల గుండెల్లో ఒక చెదరని ముద్ర వేసుకున్న గొప్ప నాయకుడని తెలిపారు.. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్,మ్యాకల నర్సయ్య ,జిల్లా నాయకులు చిటిమెల్లి రంజిత్ కుమార్ గుప్తా ,కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి, మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు వసి ఉర్ రహమాన్, (వసీం), నాయకులు ఆదెప్పు మధు, వెంకటేశ్వర దేవాలయ అధ్యక్షులు ఎతిరాజం నర్సయ్య, ధర్మకర్తలు నేతి శ్రీనివాస్,కటుకం దివాకర్, గోడికె రాములు,కోట గంగాధర్,రిజ్వాన్ పాషా, చిట్యాల లక్ష్మీనారాయణ,

## వెంకట్రావ్ పేట కవికి అందె వెంకటరాజం పురస్కారానికి ఎంపిక



**తొగుట జూలై 08 (ప్రజా జ్యోతి ):** సిద్దిపేట జిల్లా వెంకట్రావు పేట గ్రామానికి చెందిన కవి బండి కాడి అంజయ్య గౌడ్ అందె వెంకటరాజం పురస్కారానికి ఎంపికైనట్లు కవి ఉంద్రాల రాజేశం తెలిపారు. సినారె కళాభవనం కోరుట్లలో ఈ నెల 13 న భారతి సాహిత్య సంస్థ కోరుట్ల వారు అందిస్తున్న అందె వెంకటరాజం స్మారక పురస్కారం అందుకోనున్నారు. పద్య సాహిత్యంలో విశేష సేవ చేస్తూ అందె వెంకటరాజం పురస్కారానికి అంజయ్య గౌడ్ ఎంపిక కావడం పట్ల గ్రామ ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే జిల్లాకు చెందిన కవులు లక్ష్మయ్య, నర్సింహారావు, చిరంజీవి, బసవరాజ్,, కుమార్, అశోక్ తదితరులు అంజయ్య గారికి అభినందనలు తెలిపారు.నేడు జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## సిఐటియు మండల కన్వీనర్, జిల్లా కమిటీ సభ్యులు మరాటి కృష్ణమూర్తి



**జగదేవపూర్, జూలై08(ప్రజాజ్యోతి)** నేడు జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు మండల కన్వీనర్, జిల్లా కమిటీ సభ్యులు మరాటి కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. మధ్యాహ్న భోజనం కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ మండల విద్యాధికారి మాధవరెడ్డి కి వినతి పత్రం సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ స్కీం వర్కర్లకు ఆశ అంగన్వాడీ మధ్యాహ్న భోజనం కార్మికులందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యుత్ ఆర్టిజన్ కార్మికులను రెగ్యులర్ చేయాలని హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు 26 వేల వేతనాలు ఇవ్వాలని పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. నేడు జరిగే దేశవ్యాప్త సమ్మెకు అన్ని రంగాల కార్మికులు మద్దతు ఇవ్వాలని కలిసి పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## మొక్కలు నాటడం తోపాటు వాటి సంరక్షణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు

**జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**

**జగిత్యాల :** మొక్కలు నాటడం తోపాటు వాటి సంరక్షణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు.మంగళవారం జిల్లాలోని వెల్గటూర్ మండలంలోని చేగ్యాం గ్రామంలో డిఆర్డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాస్ ప్లాంటేషన్ వన మహోత్సవకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా చేగ్యాం గ్రామ పంచాయతీ లోని రైతు వేదిక దగ్గర దాదాపు 10 ఎకరాల స్థలంలో మాస్ ప్లాంటేషన్ విద్యార్థులు ,గ్రామ ప్రజలు, అధికారులు అందరూ పాల్గొని ఒక్కొక్కరూ ఒక మొక్క నాటారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద మొక్కలు నాటడం తోపాటు వాటి సంరక్షకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమం క్రింద మన జిల్లాలో ప్రస్తుత సంవత్సరం 47 లక్షల పైగా మొక్కలు నాటడం లక్ష్యంగా నిర్దేశించామని అన్నారు.

# ఘనంగా చిట్కుల మహిపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

జన్మదిన సందర్భంగా పరిశుద్ధ కార్మికులకు బియ్యం పంపిణీ..

**మనోహరాబాద్, జులై 08 ( ప్రజా జ్యోతి )** మనోహరాబాద్ మాజీ సర్పంచ్, తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు చిటుకుల మహిపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా మంగళవారం,శుభం గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హనుమంత రావు విచ్చేసి ఆయనను ఆశీర్వదించారు, ముందుగా దబిల్పూర్ చౌరస్తా నుండి భారీ బైక్ ర్యాలీతో జాతీయ రహదారి గుండా నినాదాలు చేస్తూ మనోహరాబాద్ మండలం కాళ్లకాల్ బంగారమ్మ దేవాలయం వద్ద నిలిచి బంగారమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మనోహరాబాద్ కేంద్రంలోని శుభం గార్డెన్స్ లో అభిమానులు భారీగా ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. వివిధ మండలాల నుండి గ్రామాల నుండి ఆయన సన్నిహితులు, స్నేహితులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీగా వచ్చి గజమాలతో పూలమాలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ నాయకులు మహిపాల్



రెడ్డి పారిశుద్ధ్య కార్మికులకు బియ్యంతో పాటు వారికి కావలసిన సరుకులను జన్మదిన సందర్భంగా అందించారు. ఇందులో గ్రంథాలయ చైర్మన్ సుహాసిని, కాంగ్రెస్ మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, బిజెపి నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్, భాష బోయిన చంద్రశేఖర్ ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు మల్లారెడ్డి, నేత మహేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఎండి జావేద్ భాషా, దీపక్ రెడ్డి, నాగులపల్లి వెంకట్ రెడ్డి, అబ్బురి బాలేష్, కాంగ్రెస్ మండల నాయకులు ఉమ్మడి మండల కార్యకర్తలు, సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# పది పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు - పూర్వ విద్యార్థుల ప్రోత్సాహం

**వెల్దుర్తి ప్రజా జ్యోతి జులై 8** వెల్దుర్తి ప్రభుత్వ పాఠశాల నుండి ట్రిబుల్ ఐటీ బాసరకు ఎంపికైన గుంటుకు భావన ను 1990-91 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు కెపి ప్రభాకర్, కైలాష్ శ్రీనివాస్, గుంటుకు లక్ష్మిపతి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భావన ను ఘనంగా సన్మానించారు. అనంతరం నగదు మరియు లగేజీ బ్యాగ్ ను బహుమతిగా అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంపిశ్రీ మాణిక్ ప్రభు హై స్కూల్ నూతన భవన నిర్మాణ ప్రాంగణంలో వన మహోత్సవశీ జహీరాబాద్, జూలై 08( ప్రజా జ్యోతి న్యూస్ ) నియోజకవర్గ పట్టణ పరిధిలోని శ్రీ మాణిక్ ప్రభు హై స్కూల్ నూతన భవన నిర్మాణ ప్రాంగణంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యం ఇ ఓ మానయ్య చేసి విద్యార్థులతో మొక్కలు నాటడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్నటు వంటి వనమహోత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే విధంగా విద్యార్థు లను ప్రోత్సహించాలని తెలిపారు. అలాగే మాణిక్ ప్రభు పాఠశాల ఇంత పెద్ద ఎత్తున వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం ఎంతో అభినందనీయ మని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ గంకటి శుక్లవర్ధన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, అశోక్ రెడ్డి, ఏంపల్లి విజయ్ కుమార్ అలాగే పాఠశాల అధ్యక్షులు ఎంపల్లి మల్లికార్జున్ కార్యదర్శి కొత్త కాపు సుభాష్ రెడ్డి కరస్పాండెంట్ ఎం వెంకటయ్య పాల్గొన్నారు. మరియు ఉపాధ్యాయులు శివశంకర్, అరుణ స్వరూప, మాణిక్యమ్మ, శ్రావణి




సోనీ మధు, మహానంద తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారుగా విద్యార్థుల చేత 100 మొక్కలను నాటించడం జరిగింది.కైన విద్యార్థికి ప్రోత్సాహాన్ని అందిస్తూ, భవిష్యత్తులో మరింత బాగా చదివి గ్రామానికి పేరుతేవాలని ఈ సందర్భంగా వారు సూచించారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం కూడా పదవతరగతి లో మండల స్థాయిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు మా ప్రోత్సాహం ఎప్పుడు ఉంటుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారి ఏ యాదగిరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సాంబయ్య, ఉపాధ్యాయులు వెంకటస్వామి, జయసుధ, అర్చన, అమూల్య, రాధిక, వాణిశ్రీ, రేణుక దేవి, నవనీత, శైలజ, విజయ్, వెంకటరెడ్డి, రాము, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇన్లైన్ లో అపరిచిత వ్యక్తులను నమ్మొద్దు

: ఎస్.హెచ్.వో వెంకట్ రెడ్డి

**సిర్గాపూర్ జులై 08(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఎస్.హెచ్.వో వెంకట్ రెడ్డి మండల ప్రజలకు ముఖ్య గమనిక. ఆన్లైన్ లో పరిచయమైన వారిని నమ్మి పెట్టుబడులు అస్సలు పెట్టొద్దని, గోల్డ్, ట్రేడింగ్, స్టాక్ మార్కెట్ వంటి వాటిలో లక్షలు సంపాదించవచ్చనే మాటల్ని నమ్మి ఇన్వెస్ట్ చేస్తే మోసపోతారని, పెట్టుబడి అనేది కీలకమైన నిర్ణయమని అన్నారు. అలాగే అపరిచితుల్ని నమ్మి ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని, సోషల్ మీడియా స్నేహితుల్ని అందమైన అమ్మాయిల ప్రొఫైల్స్ చూసి మోసపోవద్దు తియ్యటి మాటల వెనుక దోచేసే కుట్ర ఉండొచ్చని, కవ్వించే చాటింగ్తో ఖాతా ఖాళీ చేస్తారన్నారు. ట్రేడింగ్, గోల్డ్ ఇన్వెస్టిమెంట్స్ అంటూ నమ్మిస్తారని, ఎట్టిపరిస్థితుల్లోనూ




పెట్టుబడుల విషయంలో అపరిచితుల్ని నమ్మి ఇన్వెస్టిమెంట్ విషయంలో ఆచితూచి అడుగేయ్యాలని అన్నారు.

## సిగాచి ప్రమాదాన్ని పరిశీలించిన కేంద్ర విపత్తుల బృందం

ప్రమాదానికి కారణాలపై సమగ్ర అధ్యయనం

పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచన



**పటాన్ చెరు/ ప్రజాజ్యోతి జూలై 8:** పాశమైలారం పారిశ్రామికవాడలో ఇటీవల చోటుచేసుకున్న ఘోర ప్రమాద ఘటనపై కేంద్రం దృష్టి సారించింది. మంగళవారం నాడు జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ కేంద్ర బృందం సిగాచి ఫార్మా పరిశ్రమను సందర్శించి ప్రమాద స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు ప్రమాదానికి గల కారణాలను సమగ్రంగా విశ్లేషించేందుకు ఈ బృందం పరిశ్రమను కు చేరుకుంది ప్రమాద సమయంలో పరిశ్రమలో ఉన్న పరిస్థితులు, ఆ సమయంలో తీసుకున్న భద్రతా జాగ్రత్తలు, అందులో లోపాలేమైనా ఉన్నాయా? అనే అంశాలపై బృందం లోతుగా అధ్యయనం అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రమాదం జరిగిన తీరును, ఆ తర్వాత తీసుకున్న సహాయక చర్యలను బృందానికి వివరించారు. పరిశ్రమ లోపల నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన పనులు, రసాయనాల నిల్వ, నిర్మాణాలు, విపత్తు ప్రతిస్పందన వ్యవస్థ వంటి అంశాలను కూడా బృందం సభ్యులు సమీక్షించారు. ప్రమాదాలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై కేంద్ర బృందం పరిశ్రమ అవసరమైన భద్రతా ప్రమాణాల అమలు, శిక్షణలు, సమయానుకూల స్పందన తదితర అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వనున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, పరిశ్రమల శాఖ, అగ్నిమాపక శాఖ, కార్మిక శాఖ, రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు

- పూర్వ విద్యార్థుల ప్రోత్సాహం



**వెల్దుర్తి ప్రజా జ్యోతి జూలై 8** వెల్దుర్తి ప్రభుత్వ పాఠశాల నుండి ట్రిబుల్ ఐటీ బాసరకు ఎంపికైన గుంటుకు భావన ను 1990-91 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు కెపి ప్రభాకర్, కైలాష్ శ్రీనివాస్, గుంటుకు లక్ష్మిపతి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భావన ను ఘనంగా సన్మానించారు. అనంతరం నగదు మరియు లగేజీ బ్యాగ్ ను బహుమతిగా అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థికి గ్రామానికి పేరుతేవాలని ఈ సందర్భంగా వారు సూచించారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం కూడా పదవతరగతి లో మండల స్థాయిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు మా ప్రోత్సాహం ఎప్పుడు ఉంటుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారి ఏ యాదగిరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సాంబయ్య, ఉపాధ్యాయులు వెంకటస్వామి, జయసుధ, అర్చన, అమూల్య, రాధిక, వాణిశ్రీ, రేణుక దేవి, నవనీత, శైలజ, విజయ్, వెంకటరెడ్డి, రాము, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ పంట సాగుకు రైతుల ఆసక్తి

అల్లాదుర్గం జులై 08 (ప్రజాజ్యోతి) అల్లాదుర్గం. ఆయిల్ ఫామ్ పంటపై రైతులు ఆసక్తి చూపుతున్నారని, లీవ్ ఫామ్ కంపెనీ టెక్నికల్ అడ్వైజర్ వైయస్ రంగనాయకులు అన్నారు.. అల్లాదుర్గం రైతు వేదికలో మంగళవారం ఏర్పాటుచేసిన రైతుల అవగాహన సదస్సులో మాట్లాడుతూ ఈ పంట సాగు చేసి నాలుగు సంవత్సరాల నుండి 30 సంవత్సరాల వరకు ఆదాయం వస్తూ ఉంటుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సాగుకు సబ్సిడీలు ప్రకటించారని, అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఎస్సీ ఎస్టీలకు 100 బీసీ రైతులకు 90 ఇతరులకు 80 శాతం సబ్సిడీ వర్తిస్తుందని తెలిపారు. ఈ పంటకు పీడ పురుగుల బాధ తక్కువని, ఈ పంట సాగు వల్ల అధిక దిగుబడి పొంది రైతులు లాభాలు వచ్చేఆస్కారం ఎక్కువగా ఉంటుందని ఇప్పటివరకు జిల్లాలో వేయి ఎకరాలలో ఈ పంట సాగు చేయడం జరిగిందని ఆయా మండలాల రైతులు ఆయిల్



పంటపై నమ్మకంగా ఉన్నారని వచ్చే కొన్ని ఏళ్లలో ఈ పంట సాగు విస్తీర్ణం పెరిగే ఆస్కారం ఉందని రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజేష్, విస్తీర్ణ అధికారిలు నవీన్, అమృత్, రాజు, లీవ్ ఫామ్ అసిస్టెంట్ మేనేజర్ జాన్సన్, తదితరులు ఉన్నారు.

# మైనార్టీ గురుకుల పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

విద్యా బోధన, వసతి ,పరిశుభ్రత, ఆహార నాణ్యతపై ప్రత్యేక దృష్టి...
పి . ప్రావీణ్య,జిల్లా కలెక్టర్

సంగారెడ్డి , జూలై 8 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :– సంగారెడ్డి జిల్లా, కంది మండలంలోని మైనార్టీ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థుల వసతులు, ఆహార నాణ్యత, పరిశుభ్రత , విద్య బోధన వంటి ముఖ్య అంశాలపై సమగ్రంగా పరిశీలించారు. . ముందుగా కలెక్టర్ హాస్టల్ గదులనుపరిశీలించారు. మెనూ బోర్డు ప్రదర్శనను తిలకించారు . అనంతరం కిచెన్ షెడ్, డైనింగ్ హాల్ను పరిశీలించారు . ఆ సమయంలో వసతి గృహంలో భోజనం చేస్తున్న విద్యార్థుల వద్దకు వెళ్లి ముచ్చటించారు. డైనింగ్ టేబుల్ వద్ద భోజనం చేస్తున్న విద్యార్థులను ఆప్యాయంగా పలకరించిన కలెక్టర్ ఆహారం రుచి ఎలా ఉంది? సమయానికి భోజనం అందుతుందా? మేను ప్రకారం భోజనం అందిస్తున్నారా వంటి ప్రశ్నలు అడిగి వారి అభిప్రాయాలుతెలుసుకున్నారు. తర్వాత తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. అందరికీ పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు అందాయా అని అడిగి తెలుసుకున్నారు. గురుకుల పాఠశాలల్లో ఎదుర్కొంటున్న సమస్యలు అవసరాలపై కూడా వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .... విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేందుకు అవసరమైన బోధన ఉపకరణాలను ఉపయోగించి



విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆరోగ్యపరంగా విద్యార్థులపై తగిన శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గురుకుల ప్రాంగణం శుభ్రంగా ఉండేలా చూడాలని ,వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న వసతులను విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందేలా చూడడం అధికారుల బాధ్యత అని అన్నారు. గురుకులాల లక్ష్యం సామాన్యుల పిల్లలకు ఉత్తమ విద్యను అందించడమేనని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా మైనార్టీసంక్షేమ అధికారి దేవుజ , గురుకుల ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయులు, అధికారులు ఉన్నారు.

# మీడియా సంస్థలపై దాడులు చేస్తే సహించం

– బి ఆర్ ఎస్ పార్టీ పై ఘాటు వాక్యాలు చేసిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు
– మనోహరాబాద్ లో విలేకరుల సమావేశం



మనోహరాబాద్, జూలై 08 ( ప్రజా జ్యోతి ) బిఆర్ ఎస్ నాయకులు మీడియా పై దాడి. హెచ్చరికలు మానుకోండి. మీడియా పై దాడి చేసే ముందు .మాతో పెట్టుకోండి చూద్దాం.నేను నా కార్యకర్తలతో వస్తాను దమ్ము . ధైర్యం ఉంటే టైం చెప్పండి.ప్రజలు కాంగ్రెస్ కు అయిదు సంవత్సరాలు అధికారం ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ అభివృద్ధి పథంలో నడుస్తోంది. బీఆర్ ఎస్ నాయకులు ఫామ్ హౌజ్ లు .లక్షల కోట్ల కు ఎదిగి అహంకార దొరిని తో మాట్లాడ్తున్నారు. మీడియా పై దాడులను సహించాం. రాజకీయ లబ్ది కోసం ఆంధ్ర. తెలంగాణ అంటారు బీఆర్ ఎస్ నాయకులు బీఆర్ ఎస్ పార్టీ గ్రాఫ్ పడిపోతే ఆంధ్ర. తెలంగాణ అంటూ రెచ్చగొడుతారు. అధికారం లో ఉన్నప్పుడు కమిషన్లకు కోసం పొరుగు రాష్ట్రాల వారికి కాంట్రాక్టు ఇచ్చిన ఘనత బీఆర్ ఎస్ ది సీమాంధ్రులు తో జన్మదిన వేడుకలు జరుపుకున్నా కేటీఆర్ .ఈరోజు ఆంధ్ర తెలంగాణ అంటున్నారు.తెలంగాణ పేరుతో కులాల .మతాల. ప్రాంతాల పేరిట. విదగొట్టి రాజకీయం చేస్తోంది. బీఆర్ ఎస్,తెలంగాణ భవన్ పార్టీ కార్యాలయంలో .కమర్షియల్ కాంప్లెక్స్ చేసి ఓ న్యూస్ ఛానల్ నడుపుతున్నారు.ఫామ్ హౌస్ పేరుతో మృతి చెందిన. యాంకర్ స్వేచ్ఛ కు వేధింపులు చేసింది ఎవరు..?పూర్ణచందర్ కు ఫామ్ హౌజ్ లేదు కదా అని మైనంపల్లి హనుమంతరావు, అన్నారు. మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, పాల్గొన్నారు.

## దొంగలుగా మారిన హాస్టల్ విద్యార్థులు

రాయికోడ్ జులై 8 (ప్రజా జ్యోతి) మండల కేంద్రమైన రాయికోడ్ గ్రామంలో తరచూ దొంగతనాలు జరుగుతున్నాయని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. స్థానికుల వివరాల ప్రకారం.. ఇటీవల బట్టల దుకాణంలో దొంగతనం జరిగింది. షాప్ లో మిట్ట మధ్యాహ్నం 7 వేలు చోరీ చేసినట్లు దుకాణం నిర్వాహకుడు గుర్తించారు. ఎవరు చేశారన్న ఆరా తీస్తుండడంతో మండల కేంద్రంలో గల ఎస్సీ హాస్టల్ విద్యార్థి దొంగతనం చేసినట్లు గుర్తించారు. విద్యార్థిని నిలదీయడం తో వారి తల్లిదండ్రులు వచ్చి దొంగతనం చేసిన సొమ్మును షాపు వారికి చెల్లించారు. ఈ సంఘటన మరువక ముందే అనంతరం తాళం వేసిన ఓ ఇంటిలో మళ్లీ దొంగతనం చేయడం జరిగింది. ఆ ఇంటిలో 3 వేలు రూపాయలు చోరీ చేయడం జరిగిందని యజమాని తెలిపారు. చుట్టుపక్కల స్థానికులు మీ ఇంటి దగ్గర హాస్టల్ విద్యార్థులు ఉండగా చూసామని ఆయనకు తెలిపారు. ఇదే విషయంపై యజమాని ఎస్సీ హాస్టల్ విద్యార్థుల దగ్గరికి వెళ్లి ప్రశ్నించగా నేను చేయలేను మేము చేయలేము అని పొంతనలేని అనుమానాస్పదంగా సమాధానం చెప్పారని యజమాని ఆరోపిస్తున్నారు. ఎస్సీ మరియు బీసీ హాస్టల్ విద్యార్థులు సమయపాలన లేకుండా బయటకు వచ్చి బస్టాండు మరియు తదితర ప్రాంతాలలో పొగ త్రాగడం లాంటివి చేస్తున్నారని చుట్టూ ప్రక్కల ప్రజలు తెలుపుతున్నారు. అంటే హాస్టల్ వార్డెన్, వాచ్మెన్లు తుతూమంత్రంగా వచ్చి పని చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి.చదువుకునే విద్యార్థులు అసాంఘిక కార్యక్రమాలకు మరియు దొంగతనాలకు ఏ విధంగా మారారని వారి తల్లిదండ్రులు, స్థానికులు దుమ్మెత్తిపోస్తున్నారు. ఇప్పటికైనా సంబంధించిన ఉన్నతాధికారులు నిఘా ఉంచి వారిపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## అధినేత కేసీఆర్ ను కలిసిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి



మెదక్ నర్సాపూర్ (ప్రజాజ్యోతి ) జూలై 08: స్వల్ప అస్వస్థత కారణంగా గురువారం నాడు హైదరాబాద్ యశోద దవాఖానాలో అడ్మిట్ అయిన మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వైద్యుల సలహామేరకు శనివారం డిశ్చార్జి అయ్యారు. ఈ సందర్భంగా నంది నగర్ లోని మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాసంలో నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునీతా లక్ష్మారెడ్డి కేసీఆర్ కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి వారి యొక్క ఆరోగ్య క్షేమ పరిస్థితులను తెలుసుకోన్నారు.

## గురుపౌర్ణమి దివ్యదర్శనం అరుణాచలం వెళ్లడానికి ప్రత్యేక బస్సు సౌకర్యం డిపో మేనేజర్ మల్లేష్.



కల్హే ర్. 8.జూలై ప్రజా జ్యోతి.సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ డిపో నుండి అరుణాచలం. గురు పౌర్ణమి సందర్భంగా భక్తులు ప్రయాణికులు అరుణాచలం బయలుదేరడం జరిగింది డిపో మేనేజర్ మల్లేష్ జెండా ఊపి ప్రారంభించడం జరిగినది. సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నందులాల్ అలాగే మార్కెటింగ్ సెల్ ఇంచార్జ్ పాండు మాట్లాడుతూ ప్రతినెల పౌర్ణమికి అరుణాచలం గిరి ప్రదక్షణకు సూపర్ లగ్జరీ బస్సు పంపుతామని డిఎం తెలిపారు ప్రయాణికులు భక్తులు ఈ బస్సులు ఉపయోగించుకోవాలని డిఎం తెలిపారు.

# మైనార్టీ గురుకుల పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

**విద్యా బోధన, వసతి ,పరిశుభ్రత, ఆహార నాణ్యతపై ప్రత్యేక దృష్టి... పి . ప్రావీణ్య,జిల్లా కలెక్టర్**



**సంగారెడ్డి , జూలై 8 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** -సంగారెడ్డి జిల్లా, కంది మండలంలోని మైనార్టీ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థుల వసతులు, ఆహార నాణ్యత, పరిశుభ్రత , విద్య బోధన వంటి ముఖ్య అంశాలపై సమగ్రంగా పరిశీలించారు. . ముందుగా కలెక్టర్ హాస్టల్ గదులనుపరిశీలించారు. మెనూ బోర్డు ప్రదర్శనను తిలకించారు . అనంతరం కిచెన్ షెడ్, డైనింగ్ హాల్ను పరిశీలించారు . ఆ సమయంలో వసతి గృహంలో భోజనం చేస్తున్న విద్యార్థుల వద్దకు వెళ్లి ముచ్చటించారు. డైనింగ్ టేబుల్ వద్ద భోజనం చేస్తున్న విద్యార్థులను ఆప్యాయంగా పలకరించిన కలెక్టర్ ఆహారం రుచి ఎలా ఉంది? సమయానికి భోజనం అందుతుందా? మేను ప్రకారం భోజనం అందిస్తున్నారా వంటి ప్రశ్నలు అడిగి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. తర్వాత తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. అందరికీ పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు అందాయా అని అడిగి అవసరాలపై కూడా వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .... విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేందుకు అవసరమైన బోధన ఉపకరణాలను ఉపయోగించి విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆరోగ్యపరంగా విద్యార్థులపై తగిన శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గురుకుల ప్రాంగణం శు భ్రంగా ఉండేలా చూడాలని ,వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న వసతులను విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందేలా చూడడం అధికారుల బాధ్యత అని అన్నారు. గురుకులాల లక్ష్యం సామాన్యుల పిల్లలకు ఉత్తమ విద్యను అందించడమేనని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా మైనార్టీసంక్షేమ అధికారి దేవుజ , గురుకుల ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయులు, అధికారులు ఉన్నారు.

## ఉన్నత శిఖరాలకు చేరాలంటే క్రమశిక్షణ ఎంతో అవసరం

**సిఐ రేణుక రెడ్డి**



**అల్లాదుర్గం జులై 08 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. మంచి క్రమశిక్షణ ఉన్నత శిఖరాలు చేరుస్తుందని అల్లాదుర్గం సర్కిల్ సిఐ రేణుక రెడ్డి అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల లో పదవ తరగతి ఇంటర్మీడియట్ ఫలితాలలో ర్యాంకులు పొందిన సాధించిన విద్యార్థులకు మంగళవారం ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా మాట్లాడుతూ. విద్యార్థులు మంచి నడవడితో క్రమశిక్షణతో, చదువులు అభ్యసించాలని గురువులు బోధించిన వాటిని చక్కగా అర్థం చేసుకుని ఇష్టంగా చదవాలని సూచించారు. అనంతరం ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు కొంక రాజేశ్వర్, కళాశాల ప్రిన్సిపాల్ తుకారం లు మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా వారికి ఆత్మస్థైర్యం పెంపొందుతుందని తిని తార ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు.. గ్రామీణ ప్రాంత విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థులుకు ఉచితంగా వ్యక్తిత్వ శిక్షణ తరగతులు వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. విద్యార్థులకు ఇంటర్నేషనల్ సంగారెడ్డి రీజనల్ ద్వారా నగదు పురస్కారంతోపాటు వారి తల్లిదండ్రుల సమక్షంలో జ్ఞాపక, శాలువాతో విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ రీజినల్ కార్యదర్శి నరసింహారెడ్డి, డైరెక్టర్ ఎగ్జిక్యూటివ్ కే నర్సింహులు, సర్వేస్ కోఆర్డినేటర్ దేవల్ల రమేష్, ఎంఈఓ ధనుంజయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ (ప్రజాజ్యోతి), 08 జూలై – మరో రెండు నెలలు భవన నిర్మాణ పనులు పురోగతి సాధించాలి. విద్యా సంక్షేమ మౌలిక సదుపాయాల సంస్థ , ఇంజనీరింగ్ అధికారులు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, విద్యాశాఖ విభాగాలపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ విద్యా సంక్షేమ మౌలిక సదుపాయాల సంస్థ , ఇంజనీరింగ్ అధికారులు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్– పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ, విద్యా సంక్షేమ మౌలిక సదుపాయాల సంస్థ , ఇంజనీరింగ్ పై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో లిజిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పురోగతి ఉన్న పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు.జిల్లాలోని ఎడ్యుకేషన్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా జిల్లాలో ఎం ఆర్ సి బిల్డింగ్స్–05 , పీఎం శ్రీ లో క్లాస్ రూమ్స్ ,సైన్స్ ల్యాబ్స్–(19), 11 కోట్ల రూపాయల వ్యయంతో మెదక్ లో డైట్ బిల్లింగ్, వెల్దుర్తి మండలం లో 03 కోట్ల రూపాయల వ్యయంతో అదనపు ఇంటర్మీడియట్ బ్లాక్, పనులు, వివిధ సంక్షేమ మౌలిక సదుపాయాల సంస్థ ఇంజనీరింగ్ విభాగం, విద్యావిభాగం సమన్వయంతో వ్యవహరించాలన్నారు. చేపట్టిన పనులు,నిధులు మంజూరు చేయడం జరిగిందని, అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకుంటూ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.566 అమ్మ ఆదర్శ పాఠశాలల క్రింద ప్రభుత్వ పాఠశాలల్లోచేపట్టిన మరుగుదొడ్లు, మరమ్మత్తులు విధి విధానాలను సమగ్రంగా చర్చించారు.జిల్లాలో చేపట్టిన అన్ని భవన నిర్మాణ పనులను అతి త్వరలో పూర్తి చేయాలని, ఆ దిశగా పనులు జరిగేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డీ.ఈ.వో రాధా కిషన్,ఈఈ పంచాయతీరాజ్ నరసింహులు, విద్యా సంక్షేమ మౌలిక వసతుల సంస్థ ఈ.ఈ శ్రీనివాస్ రెడ్డి, డి .ఈ నరసింహ చారి, జేఈలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రమ్మ మహిళా శక్తి సంబరాలు ఘనంగా నిర్వహించిన ఎంపీడీవో రమేష్ బాబు....



**కల్హే ర్. 9.జూలై.. ప్రజా జ్యోతి....** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్. ఎంపీడీవో రమేష్ బాబు ఆధ్వర్యంలో ఇంద్రమ్మ శక్తి సంబరాలు నిర్వహించడం జరిగింది . ప్రతి మహిళల స్వయం ఉపాధి స్వయంసేవక్క కృషి తో తోడు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మహిళా శక్తి సంఘాల అభివృద్ధి కొరకు సహకారం అందిస్తున్న ఏకైక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మహిళను కోటీశ్వరులుగా చూడాలని కలలుగన్న ఇంద్రమ్మ మహిళా శక్తి ఎదగాలని ముఖ్యమంత్రి పిలుపుమేరకు ప్రతి ఒక్క మహిళకు పొదుపు పై నిర్వహణ ఖర్చు అవగాహన వంటి అంశాలపై స్థానిక ఎంపీడీవో. మరియు ఐ కిపి సిబ్బంది ఆధ్వర్యంలో మహిళలకు శిక్షణ అవగాహన కల్పించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి... ఏ పి. ఎం. సీ. సి.. మహిళా శక్తి గ్రూప్ సంఘ సభ్యులు అధికారులు ఉన్నంత అధికారులు పాల్గొన్నారు

# మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉంది



తొగుట జూలై 08 (ప్రజా జ్యోతి ):మండలంలోని వెంట్రావుపేట గ్రామంలో ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు.అనంతరం ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక్క ఒక్క మొక్క నాటడమే కాకుండా వాటిని రక్షించే బాధ్యత కూడా మనమే తీసుకోవాలని అన్నారు.జన్మదిన కార్యక్రమాలలో భాగంగా పర్యావరణాన్ని కాలుషితం చేయకుండా ప్రతి జన్మదినంకి ఒక్క మొక్క నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు అనిల్ ఏపీ ఓ టి ఏ , స్కూల్ హెడ్ మాస్టర్స్,ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి రవీందర్,దుబ్బాక ఆత్మ కమిటీ డైరెక్టర్ బి.ప్రవీణ్, ఫిల్డ్ అసిస్టెంట్ నవీన్, అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్స్,గ్రామ పార్టీ అధ్యక్షులు వోలపు నారాయణ, ఎం ఆర్ పి ఎస్ గ్రామ అధ్యక్షులు ఎర్రోళ్ల అర్జున్,వెంకటయ్య, స్వామి గౌడ్,సాజిద్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# బెట్టింగ్స్ లకు అలవాటు పడి చోరీలు చేస్తున్న వ్యక్తి అరెస్ట్

మెదక్ (ప్రజాజ్యోతి) జూలై 08: బెట్టింగ్ అలవాటు పడిన వ్యక్తి, మరికొందరితో కలిసి చోరీలకు పాల్పడుతున్నవారిని అరెస్టు చేసిన సంఘటన మెదక్ పట్టణంలో చోటు చేసుకుంది. ఈ సంబంధించిన మీడియా సంఘటనలో సమావేశం మంగళవారం మెదక్ జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాస్ రావునిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ.. ఫిబ్రవరిలో మెదక్ పట్టణ పోలీసు స్టేషన్ లో నమోదైన దొంగతనం కేసులో నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి 7.15 తులాల బంగారం, 60 తులాల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కేసులో తూప్రాన్ మండలంలోని నాగులపల్లి గ్రామానికి చెందిన శివకుమార్, తూప్రాన్ మండలంలోని వట్టూరు గ్రామానికి చెందిన వరలక్ష్మి, మాసాయిపేట మండలంలోని కొప్పులపల్లి గ్రామానికి చెందిన పెంటయ్య అనే నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. దొంగతనం కేసును




ఛేదించిన పోలీసు సిబ్బందిని ఎస్పీ డి.వి శ్రీనివాస్ రావు అభినందించారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ మహేందర్, డీఎస్పీ ప్రసన్న కుమార్, పట్టణ సీఐ మహేష్, పోలీసుసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు

జీవితాలు నాశనం చేసుకోవద్దు
ఎవరైనా వేధిస్తే డయల్ 100, పోలీసులకు సమాచారం అందించాలి
హుస్నాబాద్ ఏఎస్ఐ సుధాకర్

హుస్నాబాద్, జూలై 08 (ప్రజా జ్యోతి): అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మి మోసపోయి జీవితాలు నాశనం చేసుకోవద్దని హుస్నాబాద్ ఏఎస్ఐ సుధాకర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్, కాలేజ్ గర్ల్స్ హుస్నాబాద్ బాలికలకు, మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి హుస్నాబాద్ షీటీమ్ బృందం తోకలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎఎస్ఐ సుధాకర్ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ మేడమ్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. సోషల్ మీడియా, మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, మానవ అక్రమ రవాణా, బాల్య బాడ్ టచ్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు, సైబర్ నేరాలు సైబర్ బెదిరింపులు, మైనర్ డ్రైవింగ్, అపరిచిత వ్యక్తుల పట్ల ఉండవలసిన



జాగ్రత్త చర్యలు తదితర అంశాల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఎవరన్నా అవహేళన చేసినట్లు మాట్లాడినా అసభ్యకరంగా మాట్లాడిన ఇలాంటి వేధింపులకు గురిచేసిన వెంటనే డయల్ 100, సిద్దిపేట షీటీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఇన్చార్జ్ మేడం మానస, అధ్యాపకులు, హుస్నాబాద్ షీటీమ్ బృందం హెడ్ కానిస్టేబుల్ సదయ్య, మహిళా కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# మహిళల ఆర్థిక అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

తొగుట జూలై 08 (ప్రజా జ్యోతి): ఇందిరా మహిళా శక్తి సంబరాలను పురస్కరించుకొని తొగుట మండల మహిళా సమాఖ్యలో మండల ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకోనైనది. ఇందులో భాగంగా కోటి మంది మహిళలను సంఘాలలో చేర్చి కోటీశ్వరాలను చేయాలనే ప్రభుత్వ ఉద్దేశ్యంలో బాగంగా కొత్తగా సంఘాలలో లేని నిరుపేదలను గుర్తించి కొత్త సంఘాలను చేయాలని. మరియు కిషోరబాలికల సంఘాలను.15 సంవత్సరముల నుండి 18 సంవత్సరముల వయస్సు వారిని అదేవిధంగా 60 సంవత్సరముల పై బడిన వారిని వృద్ధ సంఘాలను మరియు అన్ని గ్రామాల్లో వికలాంగులను గుర్తించి వికలాంగుల సంఘాలను చేయాలని ప్రభుత్వము నుండి ఆదేశాలున్నాయని ..అదేవిధంగా బ్యాంకు లింకేజీ, ప్రతి సభ్యురాలు కు వర్తించే లోన్ బీమా రెండు లక్షల వరకు మరియు ప్రమాద బీమా పది లక్షల వరకు వర్తిస్తుందని తెలపడం జరిగింది . ఇవే కాకుండా ఇందిరా మహిళా శక్తి పాలసీల గురించి మహిళలు గ్రామీణ ప్రాంతాలలో పెరటి కోళ్ల పెంపకం,ఎంటర్ప్రైజెస్ ద్వారా వ్యాపారాలు చేసుకోవడం,స్కూల్



యూనిఫామ్ టైలరింగ్ గురించి తెలపడం జరిగింది. ప్రత్యేకంగా ప్రభుత్వం మహిళా సంఘాలకు వీరు తీసుకున్న బ్యాంకు లోన్లపై వడ్డీ లేని రుణాలు కార్యక్రమం కింద వి ఎల్ అర్ మంజూరు చేయనైనదని తెలుపటం జరిగింది. మహిళా సామాజిక కార్యక్రమాల క్రింద ప్రతి మహిళ పౌష్టికఆహారం తీసుకోవాలని గర్భిణి స్త్రీలు జాగ్రత్తలు తీసుకోవాలని. ప్రతి ఒక్క సభ్యురాలు రక్త హీనత లేకుండా ఒకసారి అందరూ రక్త పరీక్షలు చేసుకోవాలని ఏపీఎం శ్రీనివాస్ తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ గ్రామ సంఘం కు, సామాజిక సేవ దృక్పథం ఉన్న ఎస్ ఎస్ జి మహిళకు ఈ సమావేశంలో సన్మానం చేయడం జరిగింది.మరియు వన మహోత్సవం లో బాగంగా మండల సమాఖ్య కార్యాలయ ఆవరణ లో మండల సమైక్య అధ్యక్షురాలు మానస ఆధ్వర్యములో మొక్కలు నాటడం జరిగింది.. ఈ సమావేశంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు మానస తో పాటు ఓబీలు వివిధ గ్రామ సంఘాల అధ్యక్షురాల్లు, సీసీ లు, వి వో ఏ లు, సమాఖ్య సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన ఉపాధ్యాయుడిపై దాడికి ప్రయత్నించిన బీజేవైఎం దుండగులపై అట్రాసిటి కేసు నమోదు చేయాలి

దాడికి పురిగొలిపిన టీచర్ రవిబాబు ను సస్పెండ్ చేయాలి.
దళిత గిరిజన సంఘాల డిమాండ్



మెదక్ (ప్రజాజ్యోతి ) జూలై 08: మెదక్ జిల్లా హవేలి ఘనపూర్ మండలం బూరుగుపల్లి గ్రామం లోని జిల్లా పరిషత్ పాఠశాలలోని ఇంగ్లీషు ఉపాధ్యాయుడు నరేందర్ నాయక్ పై దాడికి ప్రయత్నించిన బీజేవైఎం దుండగులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని,దాడికి పురిగొలిపిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు మనువాది రవిబాబు ను సస్పెండ్ చేయాలని దళిత గిరిజన సంఘాల జేఏసీ డిమాండ్ చేశారు. మంగళవారం నాడు మెదక్ టీఎన్జీవో భవన్ లో సమావేశమైన దళిత గిరిజన సంఘాల జేఏసీ బూరుగుపల్లి సంఘటన తీవ్రంగా ఖండించింది. పాఠశాలల్లో లౌకికవాద,ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీసి స్కూల్ లోకి చొరబడి గిరిజన ఉపాధ్యాయుడి పై దాడికి ప్రయత్నించి పాఠశాల ముందు ధర్నాకు దిగిన బీజేవైఎం నాయకులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మతవాదులు చొరబడి గొడవలు సృష్టించకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు . బీజేవైఎం తప్పుడు ఫిర్యాదుతో గిరిజన టీచర్ కు జిల్లా డీఈవో జారీచేసిన షోకాజ్ నోటీసును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.దళిత గిరిజన సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్,డీఈఓ లను కలిసి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.దేశభక్తి ముసుగులో దళిత,గిరిజన, బహుజన లపై దాడులకు పాల్పడితే చూస్తూ ఊరుకోమని బీజేవైఎం నాయకులను హెచ్చరించారు. గిరిజన టీచర్ నరేందర్ నాయక్ పై జరిగిన దాడిని ఉపాధ్యాయ సంఘాలు,ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని కోరారు. ఈ సమావేశంలో దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి శంకర్,లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్,జ ాతీయ జాతీయ మాలమహానాడు జిల్లా అధ్యక్షులు కల్లూరి సంజీవ్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మన్నె బిక్షపతి, ఉద్యోగుల సంఘం నాయకులు జెల్లా సుధాకర్ వివిధ సంఘాల నాయకులు సామల అశోక్ , హన్మకొండ దయాసాగర్, దుబాసి సంజీవ్, శివ, రమేష్ నాయక్, యాదగిరి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి

## సమైక్య లో చేరికలు

ఏఐఎఫ్ డీఎస్ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం శ్రీకాంత్




హుస్నాబాద్, జూలై 08 (ప్రజా జ్యోతి): హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్యలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం శ్రీకాంత్ ఆధ్వర్యంలో అంబాల ఆంజనేయులు, బత్తుల భవన్, కాంతులు మనోహర్, తోట అరవింద్ తోపాటు పలువురు చేరినట్లు వెల్లడించారు. అనంతరం వారు మాట్లాడుతూ అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య ఒక కార్యక్రమం నచ్చి చేరడం జరిగిందన్నారు.